# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 05 ఆగస్టు , 2026 | పేజీలు : 08


# పారదర్శకంగా భూ రీ-సర్వే

## కలెక్టర్ బి.చంద్రశేఖర్



**ప్రజాపక్షం/మర్రిగూడ:** జిల్లాలో భూ రీసర్వే కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం మర్రిగూడ మండలంలోని బట్లపల్లి గ్రామంలో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ శివారు భూములు, గ్రామకంఠం భూములు, ప్రభుత్వ భూములు, రైతుల పట్టా భూములు, వివిధ శాఖలకు చెందిన భూముల సర్వే పురోగతిని కలెక్టర్ సమీక్షించారు.అనంతరం రైతులతో మాట్లాడుతూ, అత్యాధునిక శాటిలైట్ రోవర్ సాంకేతికతతో ప్రతి భూమిని అత్యంత కచ్చితత్వంతో రీసర్వే చేస్తున్నామని తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి ప్రత్యేకమైన ల్యాండ్ పార్సెల్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 90 సంవత్సరాల తర్వాత ఇంత భారీ స్థాయిలో భూముల రీసర్వే చేపడుతున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలోని రైతులందరూ ఈ కార్యక్రమాన్ని ఒక పండుగలా భావించి ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా 86,87 సర్వే నంబర్ల పరిధిలోని రైతుల పట్టా భూములకు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి,అక్కడికక్కడే పరిష్కరించారు.కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ల్యాండ్ సర్వే ఏడీ దేవరాజ్, చండూరు ఆర్డీఓ శ్రీదేవి, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, మండల సర్వేయర్ స్వప్న, ఉపసర్పంచ్ వెంకటేష్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# యువత, మహిళల ఐడియాలకు 'వుయ్ హబ్'

**ప్రజా-పక్షం/-సూర్యాపేట కలెక్టరేట్ :** యువత, మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వారి వ్యాపార ఆలోచనలకు గ్లోబల్ వేదికను కల్పించేందుకు వుయ్ హబ్ నడుం బిగించిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గ్రామీణ సెమి అర్బన్ ప్రాంతాల్లోని విద్యార్థులు, టైర్ 2, టైర్ 3 నగరాల్లోని మహిళలకు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జాతీయ స్థాయి ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. యువతను కేవలం ఉద్యోగార్థులుగానే కాకుండా ఉద్యోగులు సృష్టించే పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. 17 నుండి 23 సంవత్సరాల వయస్సు ఉన్న అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు దీనికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలోని హ్యాకథాన్లు, ఐడియాషన్ సెషన్స్ నిర్వహిస్తారని చెప్పారు. 12 వారాల పాటు ఇంటర్‌షిప్, పేటెంటింగ్ సపోర్ట్, సాఫ్ట్‌వేర్ స్కిల్స్‌పై శిక్షణ

తరువాయి 2లో



కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజాసంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారంనకిరేకల్ పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్ మండలాలకు చెందిన 256 మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు నకిరేకల్ నియోజకవర్గానికి సంబంధించి రూ.23 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశామని తెలిపారు. గత పదేళ్ల పాలనలో ప్రజలకు ఎలాంటి సబ్సిడీలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందలేదని విమర్శించారు. కడపర్తి సమీపంలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపడుతున్నామని, త్వరలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. నకిరేకల్ పట్టణంలో ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత పాఠశాల ఏర్పాటు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. మొదటి విడత నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని, అవి నిర్మాణం పూర్తి అవుతుండగా, రెండో విడత కూడా నియోజకవర్గంకు 2000 ఇండ్లు మంజురు అయ్యాయని అవి అర్హులకు చేరే విధంగా న్యాయం చేస్తుమని పేర్కొన్నారు. అదేవిధంగా కేతేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో రసాభాస




# కాలనీల అభివృద్ధే ధ్యేయం

## మునిసిపల్ చైర్‌పర్సన్ మోగుదాల పావనిరమేష్





## కూలీల ఆటో బోల్తా.. తీవ్రగాయాలు

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని రత్న వరం గ్రామ శివారులో కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో నలుగురికి తీవ్రగా యాలు కాగా పలువురికి స్వల్పగాయాలు అయ్యాయి. మండలంలోని రామాపురం గ్రామా నికి చెందిన కూలీలు రత్నవరం గ్రామంలో నాటు వేసేందుకు ఆటోలో బయలుదేరారు. రహదారి పనులు జరుగుతూ ఉండటంతో వర్షానికి రహదా రిపై గుంతల పడ్డాయి. దీంతో అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. క్షతగాత్రులను పోలీసులు కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## యువత, మహిళల ఐడియాలకు వుయ్ హబ్

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎఫ్ఎంసిజి, ఫుడ్ ప్రాసెసింగ్, చేనేత రంగాలలో 3 నెలల పాటు డిజిటల్ నెట్‌వర్కింగ్, బిజినెస్ బేసిక్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫండింగ్, లీగల్ సపోర్టు, డిజిటల్ మార్కెటింగ్‌లో 6 నెలల పాటు శిక్షణ అందిస్తామన్నారు. మహిళా ప్రామాణిక కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇతర వివరాలకు www.wehub.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు. అనంతరం వుయ్ హబ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్‌డిఓ పిడి సన్యాసయ్య, డిఇఓ అశోక్, మెప్మా పిడి శ్రీనివాస్, డిడబ్ల్యుఓ నర్సింహారావు, వుయ్ హబ్ సిఇఓ సీతాపళ్ళచుని, అసోసియేట్ డైరెక్టర్ జహంగీర్ అత్తర్ షేక్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో మంచి భవిష్యత్తు

### జిల్లా ఎస్‌పి కె. నరసింహ

**ప్రజాపక్షం/సూర్యాపేట :** క్రమశిక్షణతో కూడిన అలవాట్లు మంచి భవిష్యత్తు, విజయాన్ని అందిస్తా యని జిల్లా ఎస్పి కె. నరసింహ అన్నారు. తప్పు చేసే వారిని సంస్కరించడానికే చట్టాలు ఉన్నాయ న్నారు. యువత మంచి, చెడులను గ్రహించి చెడు కు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు గంజాయిని తరిమి కొట్టాలని విద్యార్థులు ఆత్మవి శ్వాసంతో కష్టపడి చదువాలని కోరారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులోని జయ పాఠశాలల్లో మాదక ద్రవ్యాల నిర్మూలన విద్యార్థుల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో ఉండాలని ఎవరైనా ఇబ్బంది పెడితే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ మోసాల పట్ల కూడా అప్ర మత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపాల్ ఉపేందర్, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐలు యాదవేందర్ రెడ్డి, కనక రత్నం, షీ టీం ఎస్ఐ నీలిమ, బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు హిమబిందు పాల్గొన్నారు.



# యూరియా యాప్‌ను రద్దు చేయాలి

### మీసేవ, ఇంటర్నెట్ అధిక వసూళ్లను అరికట్టాలి : సిపిఐ డిమాండ్

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యూరియా పంపిణీలో అమలు చేస్తున్న యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ నాయబ్ తహసిల్దార్ మమత, మండల వ్యవసాయ అధికారిని బి.పూజలకు వినతి పత్రం అందజేశారు. మీసేవ ఇంటర్నెట్ సెంట ర్లలో రైతుల నుంచి జరుగుతున్న అధిక వసూలను అరి కట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ,రైతు సంఘాల ఆధ్వ ర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ మాట్లాడుతూ యూరియా పంపిణీ లో యాప్ విధానం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సాంకేతిక సమ స్యలు నెట్వర్క్ అంతరాయాల వల్ల ఎరువులు సకా లంలో అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా మీసేవ ఇంటర్నెట్ సెంట ర్లలో వివిధ ప్రభుత్వ సేవల పేరుతో ప్రజల నుంచి నిబంధనలకు విరుద్ధంగా అధిక వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నిర్ణయించిన రుసుముల



మేరకే సేవలు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్లస్టర్ పరిధిలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉండా లని ఆ క్లస్టర్ రైతులకు మాత్రమే యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని డి మాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, సిపిఐ మండల కార్య వర్గ సభ్యులు పల్లె మల్లారెడ్డి, సుర్వి నరసింహ, వీర మల్ల యాదయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు తోకల రాంరెడ్డి, సర్పంచ్ ముత్యాల అంజయ్య, వార్డు సభ్యుడు పందుల యాదగిరి, భీమనపల్లి గాలయ్య, పల్లె గోపాల్ రెడ్డి, పబ్బు మారయ్య, పల్లె రాములు, సభావాత్ బుగ్గ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దండుమల్కాపురం గ్రామసభలో రసాభాస

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామసభ మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో జరి గింది. గ్రామంలో గత సర్పంచ్ ఎన్నికల నుండి అధి కార పార్టీకి, బిఆర్ఎస్ పార్టీల మధ్య కోల్డ్‌వార్ జరుగు తుంది. ఈ నేపధ్యంలో జరిగిన గ్రామసభ రసాభాసగా మారింది. గ్రామపంచాయతీల్లో అధికారుల పాలన సమయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి అవినీతి అక్రమాలకు పాల్పడిందని బిఆర్ఎస్ నేతలు గత 6 నెలలుగా ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి రూ.1.20 లక్షల అవి నీతి, అవకతవకలు అయ్యాయని ఫిర్యాదు చేశారు. ఈ సోమ్ములో కొంతమేరకు రికవరి చేసిన కూడా ఇంక రూ.50లక్షలు అవకతవకకు విచారణ కోసం వచ్చిన పంచాయతీరాజ్ అధికారులు తెల్చిన కూడా నేటికి ఆ సోమ్మును రికవరి చేయకపోడం, అవినీతికి పాల్పడి నట్లు విచారణలో తెలిన కూడా కార్యదర్శిపై చర్యలు తీసుకోకపోడం ఎంటని బిఆర్ఎస్ గ్రామ నాయకులు గ్రామసభలో ప్రస్తావను తెచ్చారు. అవకతవలకు పాల్ప డిన మిగతా సోమ్ముపై సమాధానం చెప్పాలని పంచా యతీ కార్యదర్శిని గ్రామసభలో గ్రామస్తులు నిలదీ శారు. కార్యదర్శి సమాధానం చెప్పకపోవడంతో గ్రామ సభను బహిష్కరిస్తున్నట్లు గ్రామస్తులు నినాదాలు చేస్తూ వెళ్లిపోయారు.

**గ్రామాభివృద్ధి కుంటు పడేలా పంచాయతీ కార్యదర్శి వ్యవహరిస్తున్నారు : సర్పంచ్ గిర్కంటి నిరంజన్ గౌడ్**

పంచాయతీ కార్యదర్శి రమాదేవి తీరుతో గ్రామాభి వృద్ధి కుంటుపడేలా ఉందని గ్రామ సర్పంచ్ గిర్కంటి నిరంజన్‌గౌడ్ ఆరోపించారు. గ్రామసభ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కార్యదర్శి అధికార పార్టీ నాయకుల అండదండతో అక్రమాలకు పాల్పడుతున్నా రని తెలిపారు. బిఆర్ఎస్ సర్పంచ్‌ని కనుక అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు వ్యవహరిస్తున్నారని అన్నా రు. సర్పంచ్‌గా పదవి బాధ్యతలు తీసుకున్నాక పంచా యతీ రికార్డులను, రిజిస్టర్‌ను ఇవ్వాలని అడిగితే.. ఆర్టీఐ ద్వారా తీసుకోవాలని ఉచిత సలహ ఇచ్చారని తెలిపారు. మా పాలకవర్గం ఏర్పడక ముందు సుమా రు రూ.54లక్షల నిధులు అవకతవకలు జరిగాయని గ్రామస్తులు చెప్పిన కూడా దానిపై కార్యదర్శి వివరణ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. దీనిపై ఉన్నతాధికా రులు జోక్యం చేసుకోని తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

**గ్రామసభను ఉద్దేశ్యపూర్వకంగానే అడ్డుకున్నారు ఉపసర్పంచ్ మీసాల నర్సింహ్మ**

గ్రామసభను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్దేశ్యపూర్వ కంగానే అడ్డుకున్నారని గ్రామ ఉపసర్పంచ్ మీసాల నర్సింహ్మ అన్నారు.విలేకరులతో మాట్లాడుతూ కార్య దర్శి ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అభివృద్ధి పనులు చేశారని తెలిపారు.కార్యదర్శి వివరణ ఇస్తుండగానే గ్రామసభను బహిష్కరించి వెళ్ళడం సిగ్గుచేటని అన్నా రు. ఇదిలా ఉండగా గ్రామపంచాయతీ కార్యదర్శి వివ రణ కోసం సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. దండుమల్కాపురం గ్రామసభలో జరిగిన రసాభాస మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక లోకం సంఘటితమవ్వాలి

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** శ్రమదోపిడీకి వ్యతిరే కంగా కార్మిక లోకం సంఘటితమై పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మంగళవారం బొమ్మలరామారం మండల కేంద్రం లోని ఓం శివ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఏఐటీయూసీ మండల 2వ మహాసభకు ఇమ్రాన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న స్థాపించబ డిన ఏఐటీయూసీ దేశ కార్మిక ఉద్యమ చరిత్రలో కీలక పాత్ర పోషించిందని, కార్మికుల హక్కుల కోసం నిరం తరం పోరాటాలు చేస్తూ దేశంలోనే తొలి కార్మిక సంఘంగా గుర్తింపు పొందిన సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. కనీస వేతనాల సాధన, పనిగంటల నియంత్రణ, కార్మిక సంక్షేమ చట్టాల అమలు, సామా జిక భద్రత వంటి అనేక అంశాలపై ఏఐటీయూసీ విజ యవంతమైన పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక కోడ్ల వల్ల కార్మికుల హక్కులు ప్రమాదంలో పడుతున్నా




యని ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 25న భువన గిరి జరిగే ఏఐటీయూసీ 3వ జిల్లా మహాసభలో అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఇమ్రాన్ పిలు పునిచ్చారు.రావుల భాస్కర్ అధ్యక్షతన జరిగిన మహాస భలో సిపిఐ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు పిట్టల శంకర్, కే.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా ఊట్ల కృష్ణ, ఉపాధ్యక్షులుగా శాగంటి శీను, ప్రధాన కార్యదర్శిగా రావుల భాస్కర్, సహాయ కార్యదర్శిగా బుచ్చమ్మ, కోశాధికారిగా జెట్ట బాలరాజ్, కార్యవర్గ సభ్యులుగా రేఖల మనోజ్, జెట్ట రమేష్, కూర రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## పాదయాత్రలను జయప్రదం చేయాలి

### సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయనాయుడు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** కేంద్ర ప్రభుత్వం బిజేపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను నిరసిస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాద యాత్రలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు దూళిపాళ ధనుంజయనాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం నేరేడుచర్లలో పాదయాత్రల వాల్ పోస్టర్‌ను సిపిఐ శ్రేణులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజేపి అధికా రంలోకి రాగానే ఏటా రెండువేలకోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువ తను మోసం చేసిన బిజేపి ప్రభుత్వానికి యువత తగు రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. అధికారంలోకి వస్తే విదేశి బ్యాంకులో ఉన్న నల్ల దనం వెలికి తెచ్చి ప్రతి అకౌంట్‌కు 15 లక్షల రూపాయల వేస్తా మని ప్రజలను మోసం చేశారని అన్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో ఈవీఎంలను ఎత్తివేసి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరు ద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, లక్ష్మి, ఊదర వెంకన్న, ముత్యాల భాస్కర్, పరికె భరత్, కొమ్రరాజు వెంకట్, బెల్లంకొండ గోవింద్, శ్రీనివాసగౌడ్, దొమకొండ మనోజ్, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధే ధ్యేయం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మునిసిపాలిటీల్లోని కాలనీ లను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా కృషి చేస్తానని మునిసిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావనిరమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మునిసిపాలిటీ పరిధిలోని లక్కారం, సుందరయ్యకాలని, శ్రీరాంన గర్ కాలనీ, రత్నానగర్, బంగారిగడ్డ, విద్యానగర్ కాలనీల్లో అండ ర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సిసిరోడ్లు, వాటర్‌ట్యాంక్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునిసి పాలిటీలోని ప్రజలకు మౌళిక సదుపాయలు కల్పించడం కోసం నిధులు కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మునిసిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కాసర్ల మంజుల, బద్రి గాలయ్య, బత్తుల జయమ్మ, చింతల ఉమామహేశ్వరి, పాక చిరంజీవి, ఎండి.హన్ను బాయ్, నాయకులు పాశం సంజయ్‌బాబు, కోఆప్షన్ సభ్యులు పస్తం గంగారాములు, బాబాషరీఫ్, నాయకులు పెద్దగోని రమేష్, రాంచంద్రం, మాదాని గోపాల్, శశిధర్‌రెడ్డి, నాగభూషణం, చిలు కల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ రామన్నపేట :** రా మన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుప త్రిని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంగళ



వారం పరిశీలించి రోగులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్న తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉంటలేరని ప్రతిరోజు నలుగురు డాక్టర్లు ఉండాలి కానీ ఒక్క డాక్టర్ మాత్రమే విధుల్లో ఉండడం జరుగుతుందని, ఉదయం ఓపీ సమయంలో మాత్రమే నాలుగు గంటలు ఉండి తర్వాత వారి యొక్క ప్రైవేట్ క్లినిక్ లకు వెళ్లి వైద్యం చేస్తున్నారని,దానివల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందక వచ్చిన రోగులను నల్గొండ హైదరాబాద్ ఆసుపత్రికి పంపిం చడం జరుగుతుందని, పాము కరిసిన,కుక్క కరిసిన గర్భిణీ స్త్రీలను కూడా మందులు లేవని సరైన సదుపాయాలు లేవని నల్గొండ హైద రాబాద్ ఆసుపత్రికి పంపి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్, కూనూరు సాయికుమార్, పులిపలుపుల సునీత వీరస్వామి, మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి ఆమీర్, జిల్లా నాయకులు ఎస్కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు బత్తుల వెంకన్న, బొడ్డు అలయ్య, గుండాల రాంబాబు, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, కర్రె శీను, ఎండి ఆరిఫ్, పోషబోయిన భద్రయ్య, యాదగిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజారాం

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** ఏఐటియుసి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుగులోత్ రాజారాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగష్టు 1న జిల్లా కేంద్రంలో జరిగిన ఏఐటియుసి జిల్లా 3వ మహాసభలో తనను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అసంఘటిత కార్మికులకు ప్రభుత్వం వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఏఐటియుసి రాష్ట్ర, జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల తుంగతుర్తి నియోజక వర్గ ఏఐటియుసి నాయకులు శ్యాంసుందర్, కోట రామస్వామి, పాల్వాయి పున్నయ్య, గూడ నర్సయ్య, నజీర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పెండింగ్ లేకుండా వంద శాతం పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/మోతె:** సర్ ఓటర్ నమోదు ప్రక్రియను పెండింగ్ లేకుండా వంద శాతం పూర్తి చేయాలని ఆర్‌డిఓ సూర్యనారాయణ బిఎల్‌ఓలను ఆదేశించారు. మంగళవారం మండలంలోని నామవరం గ్రామంలో జరుగుతున్న సర్ ఓటర్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇప్పటి వరకు సర్ ఓటర్ నమోదు ప్రక్రియలో తప్పులు లేకుండా వేగంగా గ్రామంలో 970 ఓట్లకు గాను వంద శాతం పూర్తి చేశారని అన్నారు. ఇంకా ఏమైనా మిగిలిపోయిన పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యం. వెంకన్న, ఆర్‌ఐ కర్ణాకర్ రెడ్డి, జిపిఓ పల్లవి, బిఎల్‌ఓలు రజిత, కిషోర్, శాంత పాల్గొన్నారు.

## క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** కబడ్డీ ఖేలో ఇండియా సెంటర్‌ను క్రీడాకారులు సద్వినియోగ పర్చుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి బి. వెంకట్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. కోదాడలోని కెఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన కబడ్డీ ఖేలో ఇండియా సెంటర్‌లో జాతీయ స్థాయి కబడ్డీ క్రీడా పోటీల్లో పాల్గొన్న సీనియర్ కబడ్డీ క్రీడాకారుడిని కోచ్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8.30 నిమిషాల వరకు, సాయంత్రం 4.30 నిమిషాల నుండి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఆసక్తి గల క్రీడాకారులు హాజరు కావాలని ఇతర వివరాలకు కబడ్డీ కోచ్ 951 5927426ను సంప్రదించాలని కోరారు.

## గీత వృత్తిని నిర్వీర్యం చేస్తున్నారు: పబ్బు వీరస్వామి

**ప్రజాపక్షం/చిట్యాల:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గీత వృత్తిని నిర్వీర్యం చేసే విధానాలను అవలంభిస్తూ గీత కార్మికుల పొట్ట గొడుతున్నారని గీతా పనివారల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పబ్బు వీరస్వామి విమర్శించారు. నల్లగొండ జిల్లా చిటాలు మండల కేంద్రంలో జరిగిన మండల శాఖ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2022 సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వన పెంపకంలో తాటి, ఖర్జూర, ఈత చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని, ట్యాంక్ బండ్‌పై స్వతంత్ర్యమున్సిపాలిటి కేంద్రంలో కళ్యాణ మండపాన్ని కొనుగోలు సమరయోధులు, మాజీ పార్లమెంట్ సభ్యులు ధర్మభిక్షం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం గ్రామంలో ఏర్పాటు చేసిన నీరా ప్రాజెక్టును పునరుద్ధరించాలని, గీత కార్మికులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని వీరస్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీతా పనివార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు, నాయకులు దేశగోని బాలరాజు, గుండాల సత్తయ్య, కూనూరు పాపయ్య, దేవేందర్, కూనూరు మారయ్య, బలుగూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాల పొదుపు




**ప్రజాపక్షం/మోతె :** పొదుపులో అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. అందిన కాడికి దండుకొని నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా ఉంది మండలంలో. అమాయక మహిళలు పొదుపు సంఘాలలో చేరి రోజువారీగా శ్రమ చేసి కూలీ చేసుకొని రూపాయి రూపాయి పోగుచేసుకొని సంపాదించిన ప్రతి పైస పొదుపులో పెట్టడంతో కొంతకాలం తరువాత ప్రతి గ్రూప్‌కు సంఘ బంధం నుంచి రుణాలు మంజూరి చేయడంతో ప్రతి మహిళా తన కాళ్ళపై తాను నిలబడే విధంగా ప్రభుత్వం సహాకారం అందిస్తుంది. ఈ తరుణంలో మండలంలోని సిరికొండ గ్రామ అధ్యక్షురాలిగా విధులు నిర్వహిస్తున్న డి. స్వాతి 5 సంఘాల నుంచి సుమారుగా రూ.2లక్షల 40వేలు కాజేసినట్లు ఆడిట్‌లో వెల్లడైంది. సుమారు రూ.80వేల వరకు మాత్రమే తిరిగి సంఘ బంధంలో జమ చేయగా మిగిలిన మొత్తం జమ చేయకపోవడంతో సంఘాల సభ్యులు అధికారులు స్పందించి మొత్తం జమ చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంకా మిగిలిన పలు సంఘ బందాలలో జరిగిన అక్రమాలపై కూడా పూర్తి విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవల్సి ఉన్నా నేటికి అధికారులు విచారణ చేయడం లేదని పలువురు సంఘబంధం సభ్యులు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఈ విషయమై ఏపిఎం మంజులను వివరణ కోరగా సిరికొండ గ్రామంలో సుమారు రూ.32 లక్షలు సంఘబంధం డబ్బులు లెక్కకు రాలేదని పూర్తిస్థాయిలో లెక్కలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఉన్న అధ్యక్షురాలు పై ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. స్వాతి వాడుకున్న రూ.1లక్ష 60వేలు సుమారు ఐదు సంఘాలలో జరిగిన అక్రమాలు నిజమేనని త్వరలోనే డబ్బులు పూర్తిగా చెల్లిస్తానని మాకు రాతపూర్వకంగా తెలియజేసినట్లు స్పష్టం చేశారు.

## బిసి విద్యార్థుల పెడింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### ముఖ్యమంత్రి కార్యాలయానికి ఉత్తరాల పంపిణీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ విద్యార్థులకు సంబంధించిన రూ.8 వేల కోట్ల రూపాయల రుసుము బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ మిర్యాలగూడ నుంచి ముఖ్యమంత్రి కార్యాలయానికి మంగళవారం ఉత్తరాలను పంపిణీ చేసినట్లు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోవాలంటే లక్షల రూపాయలు ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే రుసుముల తిరిగి చెల్లింపు బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల కాకపోవడం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఫీజులు కట్టాలని కళాశాల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తుండటంతో దిక్కుతోచని స్థితిలో విద్యార్థులు చదువులు మానేసే పరిస్థితి రాష్ట్రంలో నెలకొనడం బాధాకరమని అన్నారు. విద్యా శాఖను స్వయంగా ముఖ్యమంత్రి చూస్తున్నా ఇంత పెద్ద మొత్తంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు ధ్రువపత్రాలు ఇవ్వకపోవడం వలన ఉన్నత చదువులకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన ఆలోచన చేసి బకాయిల్లో ఉన్న రుసుముల తిరిగి చెల్లింపు మొత్తాన్ని పూర్తి స్థాయిలో విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క నాగేశ్వర రావు, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ సిద్ధం రాజు, బీసీ యువజన సంఘం నియోజకవర్గ నాయకులు మునగాల శైలేందర్, బీసీ జేఏసీ పట్టణ నాయకులు దాసరాజు జయరాజ్, సైదానాయక్, రవీందర్‌నాయక్, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణ యత్నాన్ని ఆపేయండి

### అధికారులకు బిఆర్‌ఎస్ నాయకుల వినతి



**ప్రజాపక్షం/చిట్యాల:** గతంలో టిటిడి కళ్యాణ మండపం కోసం ప్రజల విరాళంతో కొనుగోలు చేసిన భూమిని నేడు కొందరు భూమిని ఆక్రమించాలని ప్రయత్నం చేస్తున్నారని, దీనిని వెంటనే ఆపేసి అట్టి భూమిని మున్సిపల్ కార్యాలయం పేరన రిజిస్ట్రేషన్ చేయాలని నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో కళ్యాణ మండపాన్ని కొనుగోలు చేసిన స్థలంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సేల్ అగ్రిమెంట్ కాగితాలను బహిరంగ పర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2002 సంవత్సరంలో ప్రజల నుండి నిధుల సేకరణ చేపట్టి పట్టణంలోని సర్వే నెంబర్ 649లో ఒక ఎకరం 12 గుంటల భూమిని రూ. 2.50 లక్షలకు విక్రేయించేందుకు భూ యజమానులు అంగీకరించి సేల్ అగ్రిమెంట్ చేయడం జరిగిందన్నారు. కాగా నేడు వాటిని వక్రీకరించి స్థలాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్నారని వారు విమర్శించారు. భువనగిరి రోడ్డు వైపున 129 అడుగుల వెడల్పుతో అగ్రిమెంట్ జరిగిందని, దీనికి మధ్యవర్తిగా ప్రస్తుత శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఉన్నారని, కాగా నేడు జరుగుతున్న కుట్రను స్థానిక తహసిల్దార్, మున్సిపల్, పోలీస్ అధికారులు ఆపాల్సిన అవసరం ఉందన్నారు. లేని పక్షంలో ఆందోళనలను విస్తృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు బొబ్బల శివశంకర్‌రెడ్డి, కూరెళ్ళ లింగస్వామి, మెండె సైదులు, జిట్ట బొందయ్య, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు నిమ్మనగోటి శ్రీనివాస్, షేక్ షబానా అజీముద్దీన్, ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# హైవేపై గుంతలను పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు సామాజిక బాధ్యతను చేపట్టారు. మంగళవారం సూర్యాపేట పట్టణ పరిధిలో గల జాతీయ రహదారి 65 పై వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న పెద్ద పెద్ద గుంతలను ట్రాఫిక్ పోలీసులు దగ్గరుండి పూడ్చివేయించారు. విస్తరణ పనులు, వర్షాలు, వాహనాల రద్దీ కారణంగా రహదారిపై ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయి. దీనివల్ల ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనాల చోదకులు ప్రమాదాల బారినపడుతున్నారు. వాహనాల వేగం అకస్మాత్తుగా తగ్గడం వల్ల ట్రాఫిక్ జామ్‌లు కూడా ఏర్పడుతున్నాయి. ఈ విషయాన్ని గమనించిన ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, తక్షణమే స్పందించి రోడ్లపై ఉన్న గుంతలను మట్టి, కంకరతో నింపి తాత్కాలికంగా మూసివేశారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోడ్డును మరమ్మత్తు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారుల భద్రతే మా మొదటి ప్రాధాన్యత అని తెలిపారు. జాతీయ రహదారిపై ప్రయాణించేటప్పుడు ప్రమాదాలు జరగకుండా పూడ్చినట్లు వివరించారు. హైవేపై ప్రయాణించే వాహనదారులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పరిమిత వేగంతో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.

## పే స్కేల్ ఇచ్చే వరకూ పోరాటం

**ప్రజాపక్షం/మోతె :** పే స్కేల్ అమలు చేసే వరకు మా పోరాటం ఆగదని ఏపిఓ ఎస్. నాగేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వివిజిరామ్‌జి ఉపాధి హామీ కార్యాలయం ముందు నిరసన చేస్తూ ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో గడిచిన 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మాకు పనికి తగ్గ వేతనం, గుర్తింపు దక్కడం లేదన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో పే స్కేల్ ప్రకటించిందని నాటి నుంచి ఈ ప్రభుత్వం పేస్కేల్ అమలు చేయడం లేదని చెప్పారు. గత వారం రోజులుగా పెన్ డౌన్, షట్ డౌన్ చేస్తున్నా ప్రభుత్వం ప్రకటించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ మంత్రి స్పందించి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇసిఇ శ్రీహరి, టిఏలు బి. ఉమ్లా నాయక్, వి. సురేష్, రామయ్య, సిఓలు శ్రీనివాస్, మల్సూర్ పాల్గొన్నారు.

## అశ్వద్ధామ రెడ్డిని గెలిపించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఆర్‌టిసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టిఎంయూ) వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని టిఎంయూ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండలో నిర్వహించిన తెలంగాణ మజ్దూర్ యూనియన్ రీజియన్ మహాసభకు హాజరయ్యేందుకు సూర్యాపేట డిపోకు చెందిన టిఎంయు సభ్యులు ఆయన ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్‌టిసి ఉద్యోగుల విలీన ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పూర్తి చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం, కార్మికుల హక్కుల పరిరక్షణ, సంఘం బలోపేతమే తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన లక్ష్యమన్నారు. మహాసభ విజయవంతానికి సూర్యాపేట డిపో సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు బి. భాను, కార్యదర్శి మాచర్ల భాస్కర్, నాయకులు పొద్దూరి రమేష్, రాజశేఖర్ రావు, అంజయ్య, పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కారం



**ప్రజాపక్షం/చండూరు:** డబ్బాపాలు వద్దు ,తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కారమని సర్పంచ్ ముక్కాంల వెంకన్న యాదవ్ అన్నారు. మంగళవారం పుల్లెంల గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముక్కాంల వెంకన్న యాదవ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ప్రతి తల్లి తనకు బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని ,ముర్రుపాలు పట్టించడం వలన బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగడంతో పాటు మెదడు అభివృద్ధి జరిగి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ సిహెచ్ ఊషయ్య , పంచాయితీ కార్యదర్శి అంజయ్య , వార్డు సభ్యుడు నీలకంఠం జానీ, అంగన్వాడీ టీచర్లు పి. ధనలక్ష్మి , గర్భిణీలు ,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు పిల్లల ఆరోగ్యాన్ని పెంచుతాయి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** తల్లిపాలు పిల్లలు ఆరోగ్యంగా పెరగడానికి దోహదం చేస్తాయని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. మంగళవారం మండలంలోని రామన్నగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి తల్లి పిల్లలకు ముర్రు పాలు పట్టించాలని సూచించారు. ముర్రు పాలు పట్టించడం ద్వారా 300 రకాల జబ్బులు రాకుండా పిల్లలను కాపాడవచ్చని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నీరజ, సిహెచ్‌ఓ బిచ్చునాయక్, అంగన్‌వాడీ టీచర్ పుష్పలత, ఏఎన్‌ఎంలు జ్యోతి, గిరిజ, వార్డు సభ్యులు ముఢావత్ తనేష్, స్రవంతి, ఆశా కార్యకర్తలు శైలజ, యామిని పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ సంఘ నాయకులు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీజకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో సెన్సెస్ విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన హానరోరియం వేతనం, డ్యూటీ సర్టిఫికెట్లను తక్షణమే అందించాలని ఈ సందర్భం గా మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర క్రమశిక్షణ మిర్యాలగూడ అర్బన్ శాఖ అధ్యక్షుడు మునగాల రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అనుమల సైదిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మచ్చా రఘు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలోని వికలాంగుల సమాఖ్య కేంద్రాన్ని నాలుగో వార్డ్ మెంబర్ సూరపల్లి వెంకటేశం సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ప్రభుత్వం నుండి సహకారం అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. వికలాంగుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి పని చేస్తుందని పేర్కొన్నారు. వికలాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని సూచించారు.

## మిత్ర రత్నావళి బిరుదు అందుకున్న మంజుల పత్తిపాటి

ప్రజాపక్షం/గుండాల: జులై 30న స్నేహితుల దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే స్ఫూర్తిదాయకమైన కవిత్వాన్ని రచించిన మంజుల పత్తిపాటికి సాహిత్య ప్రతిభను, సాంస్కృతిక నిబద్ధతను గౌరవిస్తూ మిత్ర రత్నావళి బిరుదును ఆగస్టు 02న విజయవాడలో హనుమంతరాయ గ్రంథాలయ ంలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యంత గౌరవంతో బిరుదు, ప్రశంస పత్రాన్ని ప్రధానం చేయడం జరిగింది.

# స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి




**ప్రజాపక్షం/చౌటుప్పల్:** చౌటుప్పల్ ప్రాంతంలో ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా పరిశ్రమ యాజమాన్యాలు అన్యాయం చేస్తున్నాయని బిఆర్‌ఎస్‌వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ అన్నారు.చౌటుప్పల్ మునిసిపల్ కేంద్రంలో బిఆర్‌ఎస్‌వి కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత భూములలో పరిశ్రమలు ఏర్పాటు చేసి కాలుష్యం వెదజల్లుతు ఈ ప్రాంత యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు.దివిస్ పరిశ్రమలో వేల మంది పని చేస్తున్న కూడా స్థానికులు కేవలం పది శాతం కూడ లేరని తెలిపారు.వందకు పైగా పరిశ్రమలు ఉన్నా కూడా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వని దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వకుంటే పరిశ్రమ ముందు ధర్నా చేపడతామని అన్నారు.ఈ సమావేశంలో బిఆర్‌ఎస్‌వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి,కార్యదర్శి గుమ్మల ప్రవీణ్,ముటుకులోజు రాఘవ,నాయకలు సాయి, శివ, తరుణ్‌నాయక్,హరిసుందర్,చింటు,ఈశ్వర్ పాల్గోన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదు ఇన్‌చార్జి డీఎస్పీ రవి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని మిర్యాలగూడ ఇంచార్జ్ డీఎస్పీ జీ.రవి అన్నారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ సబ్‌డివిజన్ పరిధిలో మంగళవారం రౌడీ షీటర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ డీఎస్పీ జీ.రవి హాజరై మాట్లాడారు. ప్రాంతంలో రౌడీయిజం, బెదిరింపులు, దౌర్జన్యాలు, అక్రమ వసూళ్లు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ఎలాంటి చర్యలను సహించే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలతో పాటు అవసరమైతే నిర్బంధ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్లు నివాసం మార్చినా, పోలీస్ స్టేషన్ పరిధి దాటి వెళ్లి నివసించాలన్నా ముందస్తుగా అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విచారణకు పిలిచినప్పుడు తప్పనిసరిగా హాజరు కావాలని, కోర్టు బెయిల్ షరతులను పాటించాలని కోరారు. అక్రమ ఆయుధాలు కలిగి ఉండడం, సాక్షులను బెదిరించడం, గొడవలు సృష్టించడం చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. కొత్త నేరాల్లో ప్రమేయం ఉంటే రౌడీ షీట్ కొనసాగిస్తామని వివరించారు. నిజమైన మార్పు తెచ్చుకుని నేరాలకు దూరంగా ఉండే వారి రౌడీ షీట్ మూసివేతను అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. సత్ప్రవర్తనతో బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రశాంత జీవనం సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్, మిర్యాలగూడ వన్ టౌన్ సీఐ నాగభూషణ్, టూ టౌన్ సీఐ సోమ నర్సయ్య, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**ప్రజాపక్షం/రామన్నపేట :** న్యాయవాది మల్లయ్య హత్యకు నిరసనగా రామన్నపేటలో కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కోర్టు పరిధిలోని మల్లయ్య అనే న్యాయవాదిపై తీవ్రంగా దాడి చేసి హత్య చేసిన దానికి నిరసనగా రామన్నపేట కోర్టు పరిధిలో విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి మజీద్ మాట్లాడుతూ సభ్య సమాజంలో హత్యలతో సమస్యలు పరిష్కారం కావని న్యాయవాదిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాది మల్లయ్యపై హత్య అంటే న్యాయవ్యవస్థపై హత్య అని అన్నారు.దాడులు హత్యల సంస్కృతిని మానుకోవాలని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలరాజు,ప్రధాన కార్యదర్శి యాదాసు యాదయ్య,ఉయ్యాల హనుమంతు గౌడ్,బాతరాజు అశోక్ కుమార్,అమానుల్లా ఖాన్,నోముల స్వామి,గడ్డం నరసింహ,సతీష్ రెడ్డి,అజీజుద్దీన్,సురేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సహాయంతో ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** ఆపద అంటే పార్టీలకతీతంగా, కులాలకు అతీతంగా సహాయం చేసే గొప్ప నాయకుడు తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అడ్డగూడూరు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన మల్లీస్వామి కుటుంబానికి 50 వేలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి కోమటిరెడ్డి సహాయంతో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కడారి రమేష్, మాజీ ఎంపిటిసి గూడెపు పాండు, గోదల సోమన్న, కోమటిరెడ్డి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తల చేతుల మీదుగా కుటుంబానికి రూ.50,000 అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద అంటే పార్టీలకతీతంగా, కులాల కతీతంగా, మతాల కతీతంగా సహాయం చేసే గొప్ప ప్రజానాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అడ్డగూడూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు పట్టణ కేంద్రానికి చెందిన బాలెంల మల్లీస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన విషయం యూత్ కాంగ్రెస్ అడ్డగూడూరు మండల అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి మరియు అడ్డగూడూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి తెలుపగా వారు వెంటనే వారి మాట కాదనకుండా వారి కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కడారి రమేష్, మాజీ ఎంపిటిసి గూడెం పాండు, యూత్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ మేం ఏ రోజేనా ఆపద ఉందని మంత్రి వారి గడప తడితే, వారిది పేద కుటుంబం సార్ మీరు సహాయం చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలి సార్ అని చెప్పగానే ఆపద అంటే పార్టీలకతీతంగా, కులాలకు అతీతంగా సహాయం చేసే గొప్ప నాయకుడు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారిశెట్టి మల్లేష్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పూలపెల్లి రాజశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు షేక్ సమీర్, కాంగ్రెస్ నాయకులు చుక్క యాదగిరి, ఆసర్ల బీరుమల్లు, పరిగల సత్య నారాయణ, గండేల రవి,తుప్పతి నరేష్,సకినాల బాలరాజ్, పరిగెల మహేష్, గండేల హరీష్, కంచి మచ్చగిరి, తుప్పతి ఉపేందర్,కంచి నరేష్,కూతటి వెంకన్న,చిన్నం లక్ష్యయ్య, కందుకూరి లక్ష్మయ్య,బాలెంల సోమన్న, బోయపల్లి మధు, ఆసర్ల రమేష్ ,లోడంగి అనిల్, షేక్ సోహెల్, అలుగుబెల్లి సాయిరెడ్డి, అసర్ల పవన్, బాలెంల మహేష్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, కోమటిరెడ్డి బ్రదర్స్ అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** యూత్ ఫర్ సేవా ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారి సహకారంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సింగిల్ పెరెంట్స్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలను ఎంఈవో నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, ఎన్‌ఎంఎంఎస్ మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు సెలెక్ట్ కావడానికి యూత్ ఫర్ సేవా ఆర్గనైజేషన్ వారు మెటీరియల్ పరంగా సహకరించారని అన్నారు. ఈకార్యక్రమంలో సినియర్ ఉపాధ్యాయులు జనార్ధన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, యూత్ ఫర్ సేవా వాలంటీర్లు శ్రీశైలం, రాజు, గోపి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థియ సాయం

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అంబాల గ్రామానికి చెందిన దేశపాక అశోక్ ఇటీవల పాముకాటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ మానవసేవే మాధవ సేవా ఉద్దేశ్యంతో అశోక్ కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ. 5016లు, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈసందర్భంగా మండల వ్యాప్తంగా మబ్బు అబ్బాస్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ మబ్బు మహేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గ్రామస్థులు కొనియాడారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు మహేస్, యాదయ శ్రీహరి, పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/చౌటుప్పల్:** సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చౌటుప్పల్ సిఐ మన్మధకుమార్ అన్నారు.స్థానిక గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మొబైల్ ద్వారానే అధికంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని అన్నారు.పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలని అన్నారు.సైబర్ నేరగాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని తెలిపారు.గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్,మెసెజ్‌లు,లింకులను నమ్మవద్దని,ఎలాంటి సమాచారం వారికి ఇవ్వవద్దని పేర్కొన్నారు.సైబర్ నేరాలకు గురైనప్పుడు భయపడకుండా వెంటనే సైబర్ క్రైం హెల్ప్‌లైన్ 1930 కి ఫోన్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు సోమయ్య తదతరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘాల పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/రామన్నపేట :** తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన చేనేత సహకార సంఘాల అభినందన సభలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ చేతుల మీదుగా బోగారం చేనేత సహకార సంఘం అధ్యక్షులు వనం కృష్ణయ్య, ఉపాధ్యక్షులు రచ్చ ఆనంద్, కార్యదర్శి గుర్రం లక్ష్మణ్ బాబు, కోశాధికారి రాపోలు సత్యనారాయణలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు, చేనేత కార్మికులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## మామిళ్లగూడెంలో రూ.10 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భువనగిరి శాసన సభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మామిళ్లగూడెంలో ఎస్‌డిఎఫ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు పెదరావులపల్లి సర్పంచ్ మోటే బాలకృష్ణ మంగళవారం తెలిపారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని అన్నారు. సెక్రటరీ నర్సింహా, ఉపసర్పంచ్ భానుచందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్షమోని సత్యయ్య, మాజి వార్డ్ మెంబర్ గోపాల్ రెడ్డి, సత్తి రెడ్డి, విజయ్, మధు పాల్గొన్నారు.

## పాఠశాలకు టివి బహుకరణ

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం రామారం గ్రామంలోని స్థానిక ఎంపిపిఎస్ పాఠశాల ప్రీ ప్రైమరీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కల్వల నరేష్ రూ. 17వేల విలువ గల టివిని బహుకరించారు. విద్యార్థులు విడియోల ద్వారా సులభంగా పాఠ్యాంశాలను నెర్చుకునే వీలుంటుందని అన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం సహకరించిన కల్వల నరేష్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ సర్పంచ్ మీట్యా నాయక్ మృతికి ఎమ్మెల్యే నివాళి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం సంగ్య తండా గ్రామానికి చెందిన ములకలపల్లి మాజీ సర్పంచ్ భూక్యా మీట్య నాయక్ మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మీట్యా నాయక్ మృతుదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చారు. మీట్యా నాయక్ కుటుంబానికి ప్రభుత్వ సహకారం తప్పకుండా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## దేవుని ఆంబోతుకు అంగరంగ వైభవంగా అంతిమయాత్ర

**ప్రజాపక్షం/నకిరేకల్ (కేతేపల్లి ):**మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన దేవుని ఆంబోతుకు గ్రామస్తులు అంగరంగ వైభవంగా అంతిమయాత్ర నిర్వహించారు. చిన్నప్పుడే గ్రామానికి వదిలేసిన ఈ ఆంబోతును గ్రామ ప్రజలు పరమశివుడి వాహనమైన నందీశ్వరునిగా భావించి ఎంతో ఆప్యాయంగా చూసుకునేవారు. సుద్దబావి గడ్డ వద్ద ఆంబోతు తుదిశ్వాస విడిచిందన్న సమాచారం తెలియగానే గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని అశ్రునయనాలతో నివాళులర్పించారు.గ్రామంలోని ప్రతి వీధిలో స్వేచ్ఛగా సంచరిస్తూ ప్రజలు ప్రేమతో పెట్టే ఆహారాన్ని తింటూ పెరిగిన ఈ ఆంబోతు గ్రామంతో విడదీయరాని అనుబంధాన్ని ఏర్పరచుకుంది. దాని మృతి గ్రామంలో విషాదాన్ని నింపింది. సొంత కుటుంబపోషకాహారం అందించడం ద్వారా పిల్లల శారీరక, సభ్యుడిని కోల్పోయినంతగా భావించిన గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా అంతిమ సంస్కారాలు నిర్వహించాలని నిర్ణయించారు.ముందుగా ఆంబోతుకు పాలు, నీటితో అభిషేకం చేసి పూలమాలలతో అలంకరించారు.కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోలాటాలు, డప్పు చప్పుళ్లు, భక్తిగీతాల నడుమ గ్రామమంతా ఊరేగింపుగా అంతిమయాత్ర చేపట్టారు. మహిళలు, యువకులు, చిన్నారులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆప్యాయతను చాటుకున్నారు.చివరగా సంప్రదాయ ఆచారాల నడుమ నందీశ్వరునికి తుది వీడ్కోలు పలికారు. సొంత మనుషులకే అంతిమ సంస్కారాలు సక్రమంగా చేయని కాలంలో ఓమూగజీవికి గ్రామమంతా ఏకమై ఇంత ఘనంగా వీడ్కోలు పలకడం నకిరేకల్ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.కొర్లపహాడ్ గ్రామస్తులు మూగజీవిపై చూపిన మమకారం, సంస్కారం పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

## ప్రతిభను ప్రదర్శించి బహుమతులతో సంస్థకు గౌరవం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మం లం దేశ్ముఖి గ్రామంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆరమ్డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్ భువనగిరి కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని ఎనిమిది విభిన్న ఈవెంట్లలో ప్రతిభను ప్రదర్శించి, అనేక బహుమతులు సాధించి సంస్థకు గౌరవాన్ని తీసుకువచ్చారనీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నషా ముక్త యువా ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో భాగంగా, ఎస్ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాల భువనగిరి మై భారత్ కేంద్రం, యాదాద్రి భువనగిరి జిల్లా సహకారంతో ఆగస్టు 3న 2026న నిర్వహించిన పలు పోటీలలో తెలంగాణ యూనిట్ 1, యూనిట్ 2 కు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రూప్ సింగింగ్లో ప్రథమ బహుమతి, నుక్కడ్ నాటకంలో ద్వితీయ బహుమతి, స్లోగన్ రైటింగ్లో ద్వితీయ బహుమతి, షార్ట్ ఫిల్మ్లో ద్వితీయ బహుమతి, కవిత్వంలో తృతీయ బహుమతి శాస్త్రీయ నృత్యంలో తృతీయ బహుమతి సాధించి, నషా ముక్త యువా ప్రచారం కింద మత్తు పదార్థాల రహిత సమాజాన్ని ప్రోత్సహించడంలో తమ సృజనాత్మకత, ప్రతిభ అంకితభావాన్ని చాటిచెప్పారన్నారు. ప్రథమ బహుమతి విజేతలు రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించినట్లు ఆమె వెల్లడించారు. డైరెక్టర్ కల్నల్ రాజా దత్త, ఎన్ఎస్ఎస్ ప్రో గ్రామ్ అధికారులు డా.ఎన్.పవని, డా.ఎ న్.పద మ్మ్మ, అధ్యాపకులు ఆర్మీ డ్రిల్ ఇన్స్ట్రక్టర్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల విజయాలను ప్రశంసించి, భవిష్యత్ పోటీల్లో వారి పాల్గొనడానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాపసులదిబ్బ అంగన్వాడీలో తల్లి పాల వారోత్సవాలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని పాపసులదిబ్బ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పీఓ పి.వేణుగోపాలరావు సూచనల ప్రకారం గాంధీనగర్ సెక్టార్ పరిధిలో ఈ ప్రత్యేక చైతన్య వేడుకను ఏర్పాటు చేశారు.ఈ వేడుకలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ నజీమాబేగం మహమ్మద్, బ్లాక్ కో ఆర్డినేటర్ టి.కవిత పాల్గొని తమ ఆంతర్యాన్ని తెలియజేశారు. నవజాత శిశువుకు తల్లిపాలు అందించడం వల్ల కలిగే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను గ్రామీణ మహిళలకు క్షుణ్ణంగా బోధించారు. బిడ్డ పుట్టిన మొదటి గంట వ్యవధిలోనే ఇచ్చే ముర్రు పాలలో కొలెస్ట్రాల్ అనే అత్యంత కీలకమైన పోషక పదార్థం సమృద్ధిగా ఉంటుందని తెలియజేశారు. ఈ పాలు చంటిపిల్లలకు మొదటి రోగనిరోధక టీకాలాగా రక్షణ కల్పిస్తాయని, కాబట్టి ప్రతి తల్లి తప్పనిసరిగా పాలు ఇవ్వాలని సూచించారు. బిడ్డ జన్మించిన నాటి నుంచి 6 నెలల వయసు వచ్చే వరకు ఎలాంటి ఇతర నీళ్లు, ద్రవ పదార్థాలు పట్టించకుండా కేవలం తల్లిపాలను మాత్రమే పట్టించాలని కోరారు. 6 నెలల తర్వాత సరైన పోషకాహారం అందించడం ద్వారా పిల్లల శారీరక, మానసిక వికాసం వేగంగా జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఆవరణలో చిన్నారులకు సామూహిక అన్నప్రాసన కార్యక్రమాలను నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు టి. అరుణ, ఉమా, కిశోర బాలికలు, పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికంగా ఆయిల్ పామ్ సాగు పెంచేలా రైతులను ప్రోత్సహించాలి

### వ్యవసాయ అధికారి పివి రామన రెడ్డి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** స్థానికంగా ఆయిల్ పామ్ సాగు పెంచేలా రైతులను ప్రోత్సహించాలనీ పర్యావరణ అనుకూలమైన సాగు విధానాలు, పంట వైవిధ్యీకరణ మెరుగైన వ్యవహార పద్ధతులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి పివి రామన రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం భీమంపల్లి గ్రామంలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ ఏజెన్సీ తరఫున రైతుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్యాడీ మోనోక్రోపింగ్ నుంచి పలు హైవిల్యూ వనరుల పరిరక్షక పంటలకు పర్యాయ మార్పు చేయవలసిన అవసరం గురించి అవగాహన కల్పించారు. ఇతర దేశాల నుంచి ఎక్కువగా దిగుమతి జరుపుతున్న పామ్ ఆయిల్ మీద ఆధారాన్ని తగ్గించేందుకు స్థానిక సాగు ప్రోత్సహించాలని సూచించారు. ప్యాడీ నుంచి జుట్టు (జూట్) వంటి పండు కాకపోయే పంటలకు మార్చే విధానాలు, అనుకూలత,ఆయిల్ పంటలు విస్తరణఎరువుల వినియోగ తగ్గింపు, కూరగాయల విస్తరణ చేపట్టాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఏడిఏ ఐజాజ్ అలీ ఖాన్ మండల వ్యవసాయ అధికారి ఏ.శైలజ ఏ ఈఓలు స్వప్న,స్వేతా, క్రాంతి, నరేష్, పవిత్రన్, శివా, బలరాజు రైతులు పాల్గొన్నారు. కాగా శిక్షణలో మిగతా వ్యవసాయ పద్ధతులపై ఇంటరాక్టివ్ సెషన్లు, మట్టి పరీక్షలు, అధిక దిగుబడి వేరైటీలు, మరియు మార్కెట్ లింకేజెస్ గురించి సమాచారమిచ్చారు.ఆత్మ బృందం ఆసక్తి గల రైతులకు ఫీల్ విజిట్లు, డెమోన్స్ట్రేషన్లు మరియు ఎరువుల వినియోగ తగ్గింపు సూచనల్ని అమలు చేయడానికి అనుసరణా చర్యలు తీసుకోవలసిందిగా పేర్కొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారిస్తామని హైవే డిఇ బాలు, ఏఈ నవీన్ కుమార్, సీఐ అంజయ్యలు అన్నారు. జడ్చర్ల కోదాడ జాతీయ రహదారిపై ఉన్న వెంకటాద్రిపాలెంలోని జంకుతండాకు వెళ్లే క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఇటీవల ఈ ప్రాంతంలో చోటుచేసుకున్న తీవ్ర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడిన ఘటనను తీవ్రంగా పరిగణించి, ప్రమాదం జరిగిన స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి మాట్లాడారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ క్రాసింగ్ వద్ద భారీగా వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని గుర్తించినట్లు తెలిపారు. ప్రయాణికులు, వాహనదారుల ప్రాణ రక్షణే ధ్యేయంగా తక్షణ నివారణ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. వాహనాల వేగాన్ని అదుపు చేసేందుకు వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు పర్యవేక్షణ కోసం సిగ్నల్ వ్యవస్థ, సీసీ కెమెరాలను అమర్చి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రహదారి భద్రతను పెంచేందుకు అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు ముమ్మరం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి విజయ్ నాయక్, పకీర, కా

## అఖిల భారత జాతీయ ఓబిసి మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/చౌటుప్పల్:**కర్ణాటక రాష్ట్రంలోని బెంగూళూర్లో ఆగస్టు7న జరిగే అఖిల భారత ఓబిసి 11వ మహాసభలను జయప్రదం చేయాలని మునిసిపల్ చైర్మన్ మోగుదాల పావనిరమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మునిసిల్ కేంద్రంలోని గాంధీపార్క్లో వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు.బిసిల హక్కుల కోసం పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్చైర్మన్ గోశిక వినయ్కుమార్,బిసి యువజన సంఘం నాయకలు వీరమళ్ళ కార్తీక్గౌడ్, బండిగారి శ్రీధర్, ఆలే చిరంజీవి,సిలువేరు శ్రీనివాస్, కర్నాటి శ్యాం, ఉష్కాగుల నాగరాజు, ప్రవీణ్,నవీన్, ఆకాష్ తదితరులు పాల్గోన్నారు.

## మహిళా సమాఖ్య జిల్లా 4వ మహాసభను విజయవంతం చేయండి

### మహిళా సమైక్య కార్యదర్శి దామర లక్ష్మి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** భారత జాతీయ మహిళా సమైక్య యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభ ఆగస్టు 5న ఆలేరులో గౌడ సంఘం భవనంలో జరుగు తుందని మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మోట కొండూరు మండల మహిళా సమాఖ్య కార్యదర్శి దామర లక్ష్మి పిలుపుని చ్చారు. ఆమే మంగళవారం మండల కేంద్రంలో మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ దేశంలో నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు మారినప్పటికి మహిళలపై అత్యాచారాలు,యాసిడ్ దాడులు జరుగుతున్నాయని, ప్రభుత్వాలు దోషులకు కఠినశిక్షలు వేయకపోవడం వల్లనే ఇలా జరుగుతుందని ఆరోపించారు. భారత జాతీయ మహిళా సమాఖ్య మహిళల హక్కుల కొరకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీరకాయల లక్ష్మి , మంగమ్మ, గొట్టిపాముల శోభ, సమ్మడి మంజుల,బీరకాయల లావణ్య, అరుణ, ఇప్పసిద్ధిఎల్లమ్మ, బీరకాయల చిన్న ఎల్లమ్మ, పన్నీరు భాగ్యమ్మ, బరిగల దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉండ్రాతి వెంకన్న మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉండ్రాతి వెంకన్న మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, సర్పంచులు గర్దాస్ విక్రమ్,కూనూరు సాయికుమార్, మాజీ ఎంపిటిసిలు గాదె పారిజాత, ఎండి ఆమీర్, మాజీ సర్పంచ్ దొగ్గిపర్తి జానకిరాములు,గ్రామ శాఖ అధ్యక్షుడు మామిళ్ళ అశోక్,ఉపసర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్,వార్డు మెంబర్లు మేకల రాములు, కూనూరు లక్ష్మమ్మ, నాయకులు మామిడిపండు రెడ్డి, ఆవుల శ్రీధర్, తాళ్ల వెంకటేశం, ఎడవల్లి నరసింహ, కూనూరు మల్లేశం, మేడి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10న జైల్ భరో ను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/మునుగోడు:** కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడం కోసం ఆగస్టు 10న జరుగుతున్న జైల్ భరో ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.శనివారం మండల కేంద్రంలో సిపిఎం కార్యాలయంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల మండల సదస్సు నిర్వహించారు ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మిక వర్గం, రైతాంగం, ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు.సమావేశంలోసంఘాల జిల్లా నాయకులు సాగర్ల మల్లేష్,యాసరాని శ్రీనివాస్, మిరియాల భరత్, వడ్లమూడి హనుమయ్య,కొంక రాజయ్య,వేముల లింగస్వామి, రాములు,పావని, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కెవైసి చేయకుంటే గ్యాస్ కనెక్షన్ రద్దు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** వినియోగదారులు ఈకెవైసిని చేయకుంటే గ్యాస్ కనెక్షన్ రద్దు అవుతుందని హరికృష్ణ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ బొమ్మిడి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈనెల 7లోపు ఈకెవైసి చేయించుకోవాలని కోరారు.

## చేతివృత్తిదారులు, చిరు వ్యాపారులకు ప్రాధాన్యత కల్పించాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణంలోని ప్రధాన రహదారిపై కోర్టు ఎదురుగా అర్ అండ్‌బి, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లో గత 30, 40 సంవత్సరాలుగా స్థానికంగా నివసిస్తూ చేతివృత్తులు, చిరు వ్యాపారులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న వారికే దుకాణాలు కేటాయింపులో మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ కోరుతూ హుజూర్‌నగర్ పట్టణ బిజేపి అధ్యక్షులు హరిష్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు చిరు వ్యాపారస్తులు హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ సతీష్, చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హరిష్ మాట్లాడుతూ దశాబ్దాలుగా ఇదే ప్రాంతంలో చేతివృత్తులు, చిన్న వ్యాపారులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న వారిని విస్మరించడం సమాంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి లీగల్ సెల్ నాయకులు పిడమర్తి చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుండాగోపి, రాళ్లబండి రామారావు, మేళ్లచెరువు లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షులు పైడిమర్రి విజయ్, యువమోర్చా అధ్యక్షులు బలవంత్ సింగ్, పులి నర్సింహా, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## వీధిలైట్లను ప్రారంభించిన మేయర్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నగర మున్సిపల్ కార్పొరేషన్ 6,7 డివిజన్ పరిధిలోని ముషంపల్లి రోడ్ లో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి లైట్ లను మంగళవారం మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి ధ్యేయంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. త్వరలో మంత్రి సహకారంతో పనులను పూర్తి చేసి నల్లగొండను ఆదర్శ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,కమిషనర్ వంశీ కృష్ణ,డిప్యూటీ మేయర్ మహమ్మద్ అశ్రఫ్ అలీ అమేర్,మాజీ జెడ్‌పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్‌లు మారగొని భవాని గణేష్,దీపిక,మాజీ కౌన్సిలర్ కర్నాటి కరుణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ , వజ్జ రమేష్ యాదవ్,పిల్లి రమేష్ యాదవ్,ఖలీల్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఒకే పంటను పండించొద్దు




**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం లో భాగంగా ఎటిఎం యూనివర్శిటి, మధ్యప్రదేశ్ కి చెందిన బియస్సివ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థి, విద్యార్థులను గ్రామీణ వ్యవసాయ విధానాలు స్దితిగతులను తెలుసుకుని గ్రామీణ భాగస్వామ్యం విశ్లేషణ కార్యక్రమం ద్వారా అద్యయనం చేసినట్లు కెవికె శాస్త్రవేత్త డి ఆదర్స్ తెలిపారు. గడ్డిపల్లి సోసైటీ నందు నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్ధులు గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు అచరిస్తున్న యాజమాన్య పద్దతులు విధనాల అంశాలపై ఫీ ఛార్ట్‌లో చిత్రీకరించి రైతులకు అవగాహన కల్పించారు. అదే విధంగా రైతులు ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాశెట్టి శ్రీహరి నాగలక్ష్మి, ఉప సర్పంచ్ షేక్ గులాం, కెవికె శాస్త్రవేత్తలు డి ఆదర్స్, పి.అక్షిత్ సాయి, ఎ.కిరణ్, సిహెచ్ నరేష్, ఎన్. సుగంది, ప్రోగ్రామ్ అసిస్టెంట్ నరేష్, రైతులు సైదయ్య, బట్టపల్లి నాగయ్య, అంజయ్య, శ్రీనివాస్, ఆకుల సందీప్, సాయి దమ్మ, వీరస్వామి, శిరీష, లక్ష్మి, సాయిరాం,పాల్గొన్నారు.

## మేళ్లచెరువులో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** చిన్నారులకు ఆరోగ్యకరమైన భవిష్యత్‌కు తల్లిపాలే పునాది అని ప్రతి తల్లి ఈ విషయంలో తగిన శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక ఫోర్త్ సెంటర్ అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారులకు వేడుకగా అన్న ప్రసాన కార్యక్రమాన్ని జరిపించారు. మహిళలు తల్లుల సమక్షంలో చిన్నారులకు తొలిసారిగా గణహారాన్ని తినిపించి అంగన్‌వాడీ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ త్రివేణి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను శాస్త్రీయంగా వివరించారు. పిల్లలు పుట్టిన వెంటనే గంటలోపు అందించే ముర్రుపాలు శిశువులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, స్థానిక మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# సిసి రోడ్డు నిర్మించాలని కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/అర్వపల్లి:**మండలంలోని తుంగగూడెం ఇసుక రీచ్‌లో నిర్వహిస్తున్న మన ఇసుక వాహనం పథకం క్వారీకి జిల్లా కలెక్టర్ నిధులతో సిసి రోడ్డు నిర్మించాలని, బాట ఏర్పాటు పేరుతో ట్రాక్టర్ యజమానుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జాజిరెడ్డిగూడెం మండల కమిటి ఆధ్వర్యంలో మంగళవారం తహాశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహాశీల్దార్ సమ్మెట అశ్వినికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జాజిరెడ్డిగూడెం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మండల నాయకులు శిగ వెంకన్న, శిగ శ్రీకాంత్, శిగ వినయ్, చొల్లేటి రమణ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వైద్య సేవలు



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్:** ప్రతి ఇంటికి వైద్య సేవలు చేరేలా గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. వెంకటరమణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. 1 నుండి 19 యేండ్ల వయస్సు ఉన్న వారికి 100 శాతం వ్యాక్సిన్ హెచ్‌పివి టీకా వేయాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలు అందిస్తూ పోషక లోపం ఉన్న వారిని గుర్తించాలన్నారు. 30 ఏండ్లు పైబడిన వారికి బిపి, షుగర్, క్యాన్సర్ పరీక్షలు కోసం ఎన్‌సిడి స్కానింగ్ పూర్తి చేయాలని, క్షయ, టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్యం అందించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో తప్పనిసరిగా డ్రై డే కార్యక్రమం పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్, పిహెచ్‌ఎన్ పద్మ, పిఓలు వెంకన్న, ప్రభాకర్, సూపర్‌వైజర్ పూలమ్మ పాల్గొన్నారు.

## పద్మనాభ రెడ్డి సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/కోదాడ:**సమాజంలో అణగారిన హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహానీయుడు పద్మనాభ రెడ్డి అని ఆయన సేవలు చిరస్మరణీయమని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు, సీనియర్ న్యాయవాది సాధు శరత్ బాబు లు కొనియాడారు. మంగళవారం పట్టణంలోని బార్ అసోసియేషన్‌లో పద్మనాభ రెడ్డి 13వ వర్ధంతిని ఐఏఎల్ అధ్యక్షులు రహీం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. న్యాయవాదిగా 50వేలకు పైగా క్రిమినల్ కేసుల్లో పేదల తరపున నిలబడి న్యాయం చేకూర్చారని గుర్తు చేశారు. ఐఏఎల్ వ్యవస్థాపక నాయకుడిగా సంఘ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ కోదాడ శాఖ కార్యదర్శి వెంకటాచలం, న్యాయవాదులు మహ్మద్ రియాజ్, సామ నవీన్ కుమార్, కంచర్ల శరత్ కుమార్, బొడ్డు శ్రీనివాస్, దుగ్గి వెంకట్, రవీందర్ పాల్గొన్నారు.

## తాగునీటి కోసం బోరింగ్ మరమ్మతులు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డు నర్సయ్యగూడెంలో దెబ్బతిన్న బోరింగ్ కారణంగా తాగునీటి సమస్య ఏర్పడిందని, విషయాన్ని స్థానికులు కౌన్సిలర్ నన్నెపంగు శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో స్పందించిన కౌన్సిలర్ మంగళవారం వెంటనే బోరింగ్ మరమ్మతులు చేయించారు. మరమ్మతు పనులను కౌన్సిలర్ స్వయంగా పర్యవేక్షించి సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. పనులు పూర్తి కావడంతో బోరింగ్ ద్వారా తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ సమస్యను సత్వరమే పరిష్కరించిన కౌన్సిలర్‌ను స్థానికులు అభినందించారు.

## గీతన్నల చైతన్యయాత్ర

**ప్రజాపక్షం/నడిగూడెం:** ఆగస్టు 2 నుండి 18వ తేదీ వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్యయాత్రను జయప్రదం చేయాలని కరివిరాల గౌడ సంఘం అధ్యక్షులు చింతలపాటి రాజేష్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన మ్యానిఫెస్టోలో గీత కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని, నెలకు 4వేల పింఛన్ ఇవ్వాలని, పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేసియా మంజూరు చేయాలని కోరారు. ఆగస్టు 2 నుండి 18వ తేదీ వరకు జరిగే బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ రామయ్య, పుల్లయ్య, చలపతి, వెంకన్న, కాటమయ్య, కోటయ్య, పాపయ్య, సుధాకర్, రమేష్, ఉపేందర్, వెంకటేష్, అశోక్, నరేష్, సతీష్ పాల్గొన్నారు.

## ఇంటింటి గణన సకాలంలో పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :**సర్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి గణన సకాలంలో పూర్తి చేయాలని ఆర్‌డిఓ వేణుమాధవ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 25న మొదలైన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఈనెల 10వ తేదీ వరకు నిర్వహించబడుతుందని చెప్పారు. ఈనెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా అందజేస్తే స్వీకరిస్తామని చెప్పారు. ఓటర్ల యొక్క జాబితా నాణ్యత, ఖచ్చితత్వంతో కూడిన దానిని అధికారులు తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ జి. రాజశేఖర్ రెడ్డి, బిఎల్ఓ సూపర్‌వైజర్లు నవీన్ (ఏఎస్ఓ), రాధా, అజీజా, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి లక్ష్యాలను సాధించాలి




**ప్రజాపక్షం/కోదాడ :** ఇంటర్ మీడియెట్ విద్యార్థులు కష్టపడి తమ లక్ష్యాలను సాధించాలని ఎన్‌ఆర్‌ఎస్ కళాశాల చైర్మన్ వడ్డె రాజేష్ చౌదరి అన్నారు. మంగళవారం కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీలో ఆయన మాట్లాడారు. ఇంటర్‌మీడియెట్ విద్యార్థి దశ కీలకమని చెప్పారు. విద్యార్థులు భయం వీడి సీనియర్లతో కలిసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్ జూనియర్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ, కళాశాల డైరెక్టర్ మనోహర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పిఎన్‌ఆర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో అపరిచితులతో స్నేహం చేయొద్దు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : మహిళలు,బాలికల భద్రతకు షీ టీం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పోలీస్ కళాబృందం ఇంచార్జ్ చంద్రశేఖర్ భరోసా ఇచ్చారు.సైబర్ నేరాలు, బాలల రక్షణపై ఆటపాటలతో షీ టీం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పద్మానగర్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్, మహిళలపై వేధింపులు చట్టరీత్యా నేరమని ఆన్ లైన్‌లో అపరిచితులతో స్నేహం చేయొద్దని వ్యక్తిగత వివరాలు,ఫోటోలు పంచుకోవద్దని సూచించారు.విద్యార్థులుగంజాయి సహా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి. ఉష,హెడ్ కానిస్టేబుల్ నర్సింహ,షీ టీం కానిస్టేబుల్ రమేష్, పోలీస్ కళాబృందం సభ్యులు పురుషోత్తం, మురళి,కవిత .ఉపాధ్యాయులు విజయ్ కుమార్, నరేష్, అనిల్, ఖలీమ్మొద్దీన్, రామకృష్ణ పాల్గొన్నారు.

## దయ్యాలగండి మూల మలుపు వద్ద రోడ్డు ప్రమాదం

ప్రజాపక్షం/నందికొండ: హిల్‌కాలనీ సమీపంలోని దయ్యాలగండి మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక ఫోటోగ్రాఫర్ తీవ్రంగా గాయపడగా, మరో వ్యక్తికి గాయాలయ్యాయి.స్థానిక ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం,పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన జి. సత్యనారాయణ రెడ్డి తన కారును హిల్‌కాలనీ వైపు అతివేగంగా,నిర్లక్ష్యంగా నడుపుతూ దయ్యాలగండి మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న పల్సర్ మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## కబ్జా భూములను పరిశీలించిన తహసీల్దార్

ప్రజాపక్షం/మునుగోడు: మండలంలోని కిష్టాపురం వాగు పరివాహక ప్రాంతాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని ఆ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఇటీవల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ నరేష్, జీపీఓ ఈశ్వర య్యలు ఫీల్డ్ విజిట్ చేసి కిష్టాపురం వాగును కబ్జా చేసిన భూమిని పరిశీలించారు.ఈ సందర్భంగా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని, కబ్జా చేసిన భూమిని స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ పరిశీలనలో గ్రామ సర్పంచ్ మాలుగు శ్రీను,బోయ లింగస్వామి,7వ వార్డు మెంబర్ ఆకుల శంకర్, మేకల నరసింహ, మేకల బాలరాజ్, నక్కలగోని గణేష్,బండమీది గోపాల్, బండమీది ముత్తయ్య, నందిపాటి వెంకన్న, మహేశ్వరం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమెరికన్ తెలుగు సంఘం మహాసభలలో గోనా రెడ్డికి సన్మానం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రంలోని బాల్టిమోర్ నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన19వ అమెరికన్ తెలుగు సంఘం (ఏటీఏ) మహాసభల ముగింపు వేడుకల్లో తెలంగాణ అభివృద్ధి వేదిక (టీడీఎఫ్) చైర్మన్,కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి ఎం.వి. గోనా రెడ్డికి ఘన సన్మానం జరిగింది.తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణతో పాటు తెలంగాణ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి అమెరికన్ తెలుగు సంఘం, తెలంగాణ అభివృద్ధి వేదిక ప్రతినిధులు ఈఆత్మీయ సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా గోనా రెడ్డి మాట్లాడుతూ సముద్రాలు దాటినా తెలుగు భాష,సంస్కృతి,ఆత్మీయతను గుండెల్లో పదిలంగా నిలుపుకున్న ప్రవాస తెలుగు సోదరుల మధ్య ఈ గౌరవాన్ని అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ అరుదైన అవకాశాన్ని కల్పించిన అమెరికన్ తెలుగు సంఘం,తెలంగాణ అభివృద్ధి వేదిక నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సన్మానం తనకు మరింత ఉత్సాహాన్ని,స్ఫూర్తిని కలిగించిందని పేర్కొన్న ఆయన, ప్రాంత సుస్థిర అభివృద్ధి,సామాజిక సేవా కార్యక్రమాల కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు.

## మాదకద్రవ్యాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం

వారిని పట్టిస్తే 1లక్ష రూపాయల బహుమతి
ఇఎల్‌వి ఫౌండేషన్



ప్రజాపక్షం/చండూరు: మాదకద్రవ్యాలు విక్రయించిన , మాదక ద్రవ్యాలు సేవించిన వారిని పట్టిస్తే వారికి 1లక్ష రూపాయల నగదు బహుమతి అందజేస్తానని ఈ ఎల్వి భాస్కర్ ఫౌండేషన్ ప్రకటించింది. మాదకద్రవ్యాల విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలని , సేవించిన వారికి కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చండూరు పట్టణంలో ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి చండూరు వాల టీం సభ్యులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు మున్సిపల్ కమీషనర్ మల్లేశం , ఎస్ఐ శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మదక ద్రవ్యాలు విక్రయించిన , వాటిని సేవించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలు విక్రయించిన ,వాటిని సేవించిన వారిని పట్టిస్తే వారికి 1లక్ష రూపాయల నగదు బహుమతి ఇస్తానని ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఈఎల్వి ఫౌండేషన్ సభ్యులు , ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాల తొలగింపు యత్నంపై ఉద్రిక్తత



ప్రజాపక్షం/నల్లగొండ : పురపాలక సంఘం పరిధిలోని మర్రిగూడెం బైపాస్ జంక్షన్‌లోని బుద్ధవనంలో ప్రతిష్ఠించిన భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్,బాబూ జగ్జీవన్ రామ్,గౌతమ బుద్ధుడి విగ్రహాలను రోడ్డు వెడల్పు పనుల పేరుతో తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తూ మంగళవారం దళిత,బహుజన,సామాజిక సంఘాల నాయకులు,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న నాయకులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విగ్రహాల తొలగింపు పనులను అడ్డుకుని బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రోడ్డు వెడల్పు పేరుతో మహనీయుల విగ్రహాల విగ్రహాలను తొలగించాలని చూడడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.అభివృద్ధి పనులు చేయడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని,అయితే రాజకీయ నాయకుల స్వలాభం, కాంట్రాక్టర్ల కమిషన్ల కోసం మహనీయుల విగ్రహాల జోలికి రావడం ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య అని విమర్శించారు.అంబేద్కర్ బుద్ధవనం చుట్టూ ఉన్న ట్రాక్‌ను సంబంధిత కమిటీ సభ్యులకు తెలియజేయకుండా తొలగించే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కాంట్రాక్టులు ఎక్కడైనా చేసుకోవచ్చని,కానీ మహనీయుల విగ్రహాలను తొలగించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. విగ్రహాలపై చేయి వేయడం అంటే యావత్ దళిత సమాజం మనోభావాలను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు.విగ్రహాలకు ఎలాంటి హాని జరిగినా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో మర్రిగూడెం బైపాస్ జంక్షన్ వద్ద కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులో ఉంచేందుకు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్డి రమేష్, బిఆర్ఎస్ నాయకులు బొజ్జ వెంకన్న,జేవీసీ నాయకులు జయరాజ్, సామాజిక సంఘాల నాయకులు పాలడుగు నాగార్జున,ఐకరం శ్రీనివాస్,అయితగోని జనార్దన్ గౌడ్,బొజ్జ మహేష్,కడారి యాదయ్య,గుండు రాధిక, పాల్గొన్నారు.

## గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలకు సెర్ప్ ఇంక్యుబేటర్ చేయూత




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: జిల్లాలో వ్యక్తిగతంగా రూ.12 లక్షల వార్షిక టర్నోవర్, గ్రూపు వ్యాపారాలు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు టర్నోవర్‌తో నిర్వహిస్తున్న ఇప్పటికే ఉన్న వ్యాపార సంస్థలను గుర్తించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వై. శేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం మండల స్థాయిలో గ్రామ సంఘాల కార్యవర్గ సభ్యులు, గ్రామ సంస్థల ప్రతినిధులకు ఒకరోజు అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అర్హత కలిగిన వ్యాపార సంస్థలను ఎంపిక చేయాలని సూచించారు.గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి,వారి వ్యాపారాలను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో అమలు చేస్తున్న తెలంగాణ సెర్ప్ ఇంక్యుబేటర్ కార్యక్రమంపై జిల్లా స్థాయి అవగాహన,కార్యాచరణ ప్రణాళిక శిక్షణను మంగళవారం నల్లగొండలోని టిటిడిసి జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జిల్లాలోని జిల్లా ప్రాజెక్టు నిర్వాహకులు, మండల ప్రాజెక్టు నిర్వాహకులు, సమన్వయకర్తలు, వ్యవసాయేతర ఉపాధి వనరుల సిబ్బంది, గ్రామీణ జీవనోపాధి అభివృద్ధి సిబ్బంది, వ్యాపారాభివృద్ధి సేవల సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.శ్రవణ్ కుమార్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎం.మాధవి,కోశాధికారి సునీత,జిల్లా ప్రాజెక్టు నిర్వాహకుడు (వ్యవసాయేతర ఉపాధి) వీరయ్య, జిల్లా ప్రాజెక్టు నిర్వాహకులు రామలింగయ్య ,శ్రీనివాస్, సోమయ్య, మండల ప్రాజెక్టు నిర్వాహకుడు (వ్యవసాయేతర ఉపాధి) బాషపాక చంద్రశేఖర్, జిల్లా శిక్షణ సమన్వయకర్త మధుసూదన్ రెడ్డి,టీశాట్ ప్రతినిధి సాయి పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్య పెంచిన ఉపాధ్యాయుడి బదిలీపై ఆగ్రహం

ప్రజాపక్షం/చండూరు (ఘట్టుప్పల్):మండలంలోని అంతంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయుడు ఎ.శేఖర్‌ను విద్యార్థులు లేని పాఠశాలకు డిప్యుటేషన్‌పై పంపడాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈమేరకు బుధవారం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి వినతిపత్రం అందజేశారు.గ్రామస్తులు పేర్కొన్న వివరాల ప్రకారం అంతంపేట పాఠశాలలో విద్యార్థుల చేరికలు పెంచేందుకు శేఖర్ ఉపాధ్యాయుడు తల్లిదండ్రులను చైతన్యపరిచి విశేషంగా కృషి చేశారు. ప్రస్తుతం పాఠశాలలో సుమారు 100 మంది విద్యార్థులు ఉన్నారని, ఇలాంటి సమయంలో ఆయనను విద్యార్థులు లేని పాఠశాలకు డిప్యుటేషన్‌పై పంపడం విద్యార్థుల భవిష్యత్తుకు,పాఠశాల అభివృద్ధికి తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.డిప్యుటేషన్ ఉత్తర్వులను వెంటనే రద్దు చేసి శేఖర్‌ను తిరిగి అంతంపేట పాఠశాలలోనే కొనసాగించాలని, లేదంటే గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## నేడు మండలంలో ఎంఎల్ఏ పర్యటన

ప్రజాపక్షం/దేవరకొండఫ: దేవరకొండ మండలంలో బుధవారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ దేవరకొండ మండల అధ్యక్షులు మారుపాకుల సురేష్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో బివి జి రామ్ జి నిధుల నుండి నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, రూ. 5లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

## గోరింటాకు వేడుకలు

ప్రజాపక్షం/నకిరేకల్ : ఆషాఢ మాసం సందర్భంగా కనకదుర్గ ఆలయంలో గోరింటాకు వేడుకను దుర్గామాత కమిటీ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కందాల సత్తిరెడ్డి సరిత, మాజీ చైర్మన్ బ్రహ్మదేవర పద్మ, రావిరాల కవిత,గంధమల్ల నాగలక్ష్మి, గోలి పద్మ, ఉప్పల శోభ, కళావతి, సింగర్ యాదమ్మ, వెంకటలక్ష్మి, కాసర్ల లక్ష్మి, పాలవరపు పద్మ, వీర్లపాటి రామ, అలివేలు, ధనమ్మ, రమా, లత, మాలతి తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/చండూరు: ఉప సర్పంచ్‌ల ఫోరం చండూరు మండల నూతన కమిటీని సోమవారం మండలంలోని 19 గ్రామాల ఉపసర్పంచ్‌లు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడుగా మహ్మద్ మహబూబ్ బంగారిగడ్డ , అధ్యక్షుడుగా సరికొండ ముత్యాలు బోడంగిపర్తి , ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి రాములు దోనిపాముల , ఉపాధ్యక్షుడుగా కామిశెట్టి రమణ శిర్దపల్లి , సహాయ కార్యదర్శిగా సిహెచ్ ఉశయ్య పుల్లెంల , కోశాధికారిగా టేశాధికారిగా వినోద్ రెడ్డి గుండ్రపల్లి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్‌ల ఫోరం మండల నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన సరికొండ ముత్యాలు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధి తో పాటు ఉప సర్పంచ్‌ల హక్కుల కోసం పోరాటం చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల ఉపేందర్ , మర్ల వెంకన్న, పల్లపు స్వామి , కడారి నర్సింహ్మ, పగిళ్ల రమణమ్మ , కట్ట స్వర్ణ , కురుపాటి నిర్మల , గుండెబోయిన సైదులు , చొప్పరి మాలతి , మారగోని రజిత తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అమ్మవారికి చీర సారె

ప్రజాపక్షం/వేములపల్లి: మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ చక్ర కనకదుర్గమ్మ తల్లికి అంగరంగ వైభవంగా చీరే సారే ఒడిబియ్యం అందించి అమ్మవారిని కన్నుల పండుగ గ్రామస్తులు దర్శించుకున్నారు కొలిచిన వారికి కొంగు బంగారం గా కోరిన కోరికలు తీర్చే దేవతగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న అమ్మవారికి బోనాలను సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాల కింద పనులన్నింటినీ రెండింతలు వేగవంతం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ఎత్తిపోతల పథకాల భూసేకరణ పెండింగ్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినందున ఆయా ఎత్తిపోతల పథకాల కింద జిల్లాలో చేస్తున్న పనులన్నింటినీ రెండింతలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీలను ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ఎత్తిపోతల పథకాల భూసేకరణ,చెల్లింపులు తదితర అంశాలపై ఇంజనీరింగ్ అధికారులతో పాటు, ఏజెన్సీ లతో సమీక్షించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎత్తిపోతల పథకాల కింద సేకరించిన భూములకు సంబంధించి రైతులకు చేయాల్సిన చెల్లింపులకు గాను నిధులను విడుదల చేసినందున,అవార్డు లను వెంటనే పాస్ చేయాలని, సేకరించిన భూములన్నింటిని ఆయా ప్రాజెక్టుల కింద నీటిపారుదల శాఖ అధికారులకు అప్పగించాలని ఆదేశించారు. అలాగే పనులు చేపట్టిన ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు వెంటనే పనులను ప్రారంభించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆయా ఎత్తిపోతల పథకాల వారిగా సమీక్షిస్తూ పెండ్లిపాకల రిజర్వాయర్ కు సంబంధించి ఎస్ డి సి యూనిట్ 1 కింద ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి చెల్లింపులను ఈ వారంలోపు పూర్తిచేయాలని,తక్షణమే భూముల పొజిషన్ ను ఇరిగేషన్ అధికారులకు అప్పగించాలని, 15 రోజుల్లో ఏజెన్సీ పనులు ప్రారంభించాలన్నారు.అలాగే డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులపై దృష్టి సారించాలని చెప్పారు. శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,డిఆర్ఓ దశరథ్, స్పెషల్ కలెక్టర్ ఆర్డి.మాధురి,ఆర్డిఓలు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/కోదాడ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఉట్టి మాటలు చెప్పకుండా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌తో కలిసి ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫ్యూచర్ సిటి, మూసీ ప్రక్షాళన, అందాల పోటీ, ఫుట్‌బాల్ మ్యాచ్‌లకు లక్షల కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, పిఆర్‌సి, పాత పెన్షన్ అమలుకు నిధులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యోగులు నేడు తమ హక్కుల కోసం రోడ్డెక్కడం బాధాకరమన్నారు. ఈ ఏడాది జూలైతో కలిసి 6 డిఏలు పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే వాటిని విడుదల చేయాలన్నారు. పిఆర్‌సిపై స్పష్టత ఇచ్చి సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలన్నారు. రిటైర్‌మెంట్ బకాయిలు, పెన్షన్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. ఉద్యోగుల జీతాల నుండి 1.5 శాతం ఇహెచ్‌ఎస్ కోత విధించినప్పటికి వైద్య సేవలు అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరేట్ల వద్ద ఉద్యోగులు ధర్నా చేయగా రెండు నెలల క్రితం ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేదని విమర్శించారు. 317 జిఓను రద్దు చేసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. తక్షణమే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీమ్, కౌన్సిలర్ చీమ నరేష్, మాజీ పట్టణ అధ్యక్షులు కె.బాబు, గట్ల కోటేశ్వర్‌రావు, ఉపేందర్, కరీముల్లా, వెంకట్ పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. మంగళవరం వైరా క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూ.45కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆ నిధులతో అన్ని 20 వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైరా మున్సిపాలిటీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని, అప్పట్లో ప్రారంభించిన పలు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని విమర్శించారు. గత పాలకుల ఆర్థిక నిర్వహణలో లోపాల కారణంగా రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్లిందని ఆరోపించారు. ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ వైరా అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అధికారులు అభివృద్ధి పనులు నాణ్యతతో నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కాంగెరస్ జిల్లా మెడికల్ అండ్ హెల్త్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మార్కెట్ చైర్మన్ గంగారావు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్, విద్యుత్, ఆర్అండ్‌బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసింది..

### -చికిత్స పొందుతున్న వేణును పరామర్శించిన రాకేష్ రెడ్డి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిరుద్యోగులను నమ్మిస్తూ మోసం చేసిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన యూత్ డిక్లరేషన్ నేడు నిరుద్యోగుల పాలిట మరణశాసనంగా మారిందన్నారు. మధిర నియోజక వర్గానికి చెందిన నిరుద్యోగి ఉద్యోగం రాక మనస్తాపంతో ఆత్మహత్యాయత్నంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జి. వేణుకుమార్‌ను ఏనుగుల రాకేష్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ వేణును ఫోన్‌లో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు సరైన జాబ్ క్యాలెండర్, ఉద్యోగాలు రాకపోవడంతో మనస్తాపంతో ఆత్మహత్యలకు ప్రయత్నిస్తున్నారన్నారు. వేణుకుమార్ రాసిన మూడు పేజీల సూసైడ్ నోట్ అతని ఒక్కడి ఆవేదన కాదని తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగుల ఆక్రోశమన్నారు. ఈ వ్యవహారాన్ని ప్రేమ వ్యవహారమంటూ తప్పుదోవ పట్టించే కుట్ర చేస్తుందన్నారు.వెంటనే యూత్ డిక్లరేషన్‌ను అమలు చేసి జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతిని అందించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు జి. సంజీవరెడ్డి, బి. మురళికృష్ణ, ఎం. విజయ్‌కుమార్, రాజేష్, షారూఖ్, జే. కళ్యాణ్, సాయిదీప్, సాయి ప్రసాద్ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇంజనీర్



ప్రజాపక్షం/తుర్కపల్లి : తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, హౌసింగ్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ చైతన్యకుమార్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఇంటింటికి తిరిగి పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలను మై వన్ టెక్నాలజీ ద్వారా నిర్మాణం చేపట్టిన ఇండ్ల నాణ్యత పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు వేగవంతం త్వరగా పూర్తి చేయాలని, ఉన్నత పాఠశాల తరగతిల నిర్మాణాన్ని పరిశీలించారు. ఆర్థిక భారం ఉన్న లబ్ధిదారులకు సాయి మణికంఠ ఇన్ఫ్రా, ఆస్ట్రానిక్ కన్స్ట్రక్షన్,స్కై పాత్ ఇన్ఫ్రా ఏజెన్సీల ద్వారా నిర్మాణాలు పనులు వేగవంతం చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు షేర్ వాల్ టెక్నాలజీ నాణ్యత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల పిడి అలివేలు, ఎంపీడీవో గీతారెడ్డి, డిఈ హౌసింగ్ శ్రీరాములు, హౌసింగ్ ఏఈ నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంజ నరేష్, ఉపసర్పంచ్ జేరిపోతుల బాల నర్సయ్య, దొమ్మాట బాబు, కారోబార్ దుడుక బాబు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు



ప్రజాపక్షం/నకిరేకల్ : పట్టణంలోనే అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఆశ్ర అంజుమ్ మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు డెలివరీ అయిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని, పిల్లలకు ఆరు నెలల దాకా కచ్చితంగా తల్లిపాలు పట్టించాలని సూచించారు. తల్లిపాలు తాగడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని , తల్లి బిడ్డలకు మధ్య అనుబంధం పెరుగుతుందని, తల్లిపాలు బిడ్డ మేధాశక్తి మెరుగుపరచడానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రాధిక అంగన్వాడి టీచర్ నాగలక్ష్మి, గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రెడ్డి జాగృతి నాయకులు మంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు ఎమిరెడ్డి నర్సిరెడి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఆ హామీని వెంటనే అమలు చేసి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.రెడ్డి సామాజిక వర్గానికి విద్య,ఉపాధి,స్వయం ఉపాధి,ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమం రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి మహిళా జిల్లా అధ్యక్షురాలు జినుగు జ్యోతి రెడ్డి,ప్రధాన కార్యదర్శి కంచర్ల విజయ రెడ్డి, ఉపాధ్యక్షురాలు ఎర్రమాద హేమ రెడ్డి,నల్లగొండ టౌన్ అధ్యక్షుడు మారెడ్డి వెంకట రెడ్డి,సభ్యులు మెండు వెంకటరెడ్డి,బోధనపు భీమ్ రెడ్డితో పాటు రెడ్డి జాగృతి సభ్యులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటీ లైన్‌మెన్‌పై ఎంపిడిఓ ఆగ్రహం

ప్రజాపక్షం/నకిరేకల్ : మండలంలోని ఒగోడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన జిపిడిపీ గ్రామ సభకు గైర్హాజరైన ఎలక్ట్రిసిటీ లైన్‌మెన్ నిర్లక్ష్యంపై ఎంపీడీవో జి బ్రహ్మాచారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఎలక్ట్రికల్ సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న సమయంలో లైన్‌మెన్ రాకపోవడంతో ఎంపీడీవో విద్యుత్ ఏఈ తో ఫోన్ చేసి మాట్లాడారు. దీంతో లైన్‌మెన్ వెంటనే గ్రామసభకు హాజరై విద్యుత్ సమస్యలపై గ్రామస్థులకు సమాధానాలు ఇచ్చారు.గ్రామంలో ప్రతిరోజూ చెత్త సేకరణ ట్రాక్టర్ తిరగడం లేదని,తడి చెత్త పొడి చెత్త సేకరించకపోవడంపై ఎంపీడీవో కు గ్రామ సభలో ఫిర్యాదు చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్య ధోరణి తగదని, గ్రామ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ కార్యదర్శి, సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో సర్పంచ్ పల్లెబోయిన లెనిన్ బాబు, ఉప సర్పంచ్ పులి రేవతి లింగయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.